మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 27.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 02 ॥ వెల (Price) రూ.6.50

షష్ఠి

గురువారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి సాయంత్రం 6-40 వరకు. నక్షత్రం: శతభిషం ఉదయం 11-36 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-38 నుంచి రాత్రి 7-08 వరకు. రాహుకాలం: పగలు 1-57 నుంచి పగలు 3-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-07 నుంచి ఉదయం 11-00 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-22 నుంచి సాయంత్రం 4-15 వరకు. అమృతకాలం: రాత్రి 2-39 నుంచి తెల్లవారుజామున 4-09 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

మూజువాణి ఓటుతో ఎన్నిక

వరుసగా రెండోసారి బాధ్యతలు

ప్రధాని, రాహుల్ అభినందనలు

› 8



వాస్తవిక అంశాలు.. సంగత సత్యాలు

భారతీయ న్యాయ సంహిత -2023పై విశ్లేషణ



## కేసీఆర్ నివాసానికి ప్రజల తాకిడి

- నిత్యం పార్టీ కార్యకర్తలు, అభిమానుల సందర్శన
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తున్న జననేత
- కుటుంబసమేతంగా తరలివచ్చి కేసీఆర్‌తో ఫొటోలు
- 11 రోజులుగా కోలాహలంగా ఎర్రవల్లి పరిసరాలు

హైదరాబాద్, జూన్ 26 (నమస్తే తెలంగాణ): సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నివాసానికి పార్టీ కార్యకర్తలు, అభిమానుల తాకిడి రోజురోజుకు పెరిగిపోతున్నది. తమ అభిమాన నేతను చూసేందుకు ప్రతిరోజు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఆయనను శాలువాలతో సత్కరించి, కుటుంబసమేతంగా ఫొటోలు దిగుతున్నారు. వచ్చిన ప్రతి కార్యకర్తను, › 3వ పేజీలో

## చేర్చుకోవడాలు ఆగవ్ తర్వాత మీ ఇష్టం

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఢిల్లీలో ఝలక్
- కలిసింది కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మాత్రమే
- అపాయింట్‌మెంట్ ఇవ్వని సోనియా, రాహుల్
- ఏదైనా ఉంటే సీఎంతో మాట్లాడుకోండన్న కేసీ

› 10

## కాంగ్రెస్ పార్టీలో ఫిరాయింపు లొల్లి

- పాంచ్‌న్యాయ్ సూత్రాలకు విరుద్ధమంటూ సొంత పార్టీ నాయకుల నుంచే విమర్శలు
- ఢిల్లీని తాకిన తెలంగాణ పంచాయితీ
- అధిష్ఠానానికి తలనొప్పిగా రేవంత్‌రెడ్డి తీరు



తెలంగాణ భవన్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

## అనర్హత వేటు వేయాల్సిందే

- పోచారం, సంజయ్‌ని అనర్హులుగా ప్రకటించాలి
- స్పీకర్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి డిమాండ్
- సొంత మ్యానిఫెస్టోనే కాంగ్రెస్ ఉల్లంఘిస్తున్నది
- పిటిషన్ స్వీకరించేందుకు స్పీకర్ టైమివ్వడం లేదు
- ఈ-మెయిల్, స్పీడ్‌పోస్ట్ ద్వారా పంపామని వెల్లడి

హైదరాబాద్, జూన్ 26 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే దాకా విడిచిపెట్టబోమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తేల్చిచెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌పై స్పీకర్ › 10వ పేజీలో

# నిరుద్యోగుల యుద్ధభేరి



ఈమె పేరు బొనగాని భానుప్రియ. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్. ట్రిబ్ నిర్వహించిన పీజీటీ గణితం దివ్యాంగ కోటాలో ఎంపికయ్యారు. ఫిబ్రవరి 15న ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను అందుకున్నారు. ఇప్పుడామె అనర్హురాలంటూ అధికారులు పక్కనపెట్టేశారు. సీఎం ఆదేశాలకు ఉన్న విలువ ఇదీ!

## సీఎం ఆర్డరే క్యాన్సిల్

- అనర్హురాలంటూ పోస్టింగ్ ఇవ్వని గురుకుల సొసైటీ
- ఆవేదన చెందుతున్న కరీంనగర్ జిల్లా అభ్యర్థిని
- వైకల్య నిర్ధారణ లేకుండానే నాడు అభ్యర్థుల ఎంపిక
- నేడు బ్యాక్‌లాగ్‌లో పడిపోతున్న పోస్టులు

› 2

పెండింగ్‌లో ఉన్న రెండువేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద గురుకుల అభ్యర్థులు ఆందోళనకు దిగారు. మోకాళ్లపై నిల్చుని నినాదాలు చేశారు. సీఎం లేరని తెలిసి పెద్దమ్మతల్లిగుడి వద్ద ఆందోళనకు దిగారు. అక్కడి నుంచి నేరుగా గాంధీభవన్‌కు వెళ్లి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## సీఎం ఇంటి ముట్టడి ఉద్రిక్తం

- సర్కారుపై గురుకుల అభ్యర్థుల ఫైర్
- పోస్టుల భర్తీ కోరుతూ మోకాళ్లపై నిరసన
- అభ్యర్థులపై భద్రతా సిబ్బంది జులుం
- గాంధీభవన్ వద్ద నిరుద్యోగుల భిక్షాటన
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మూడో రోజుకు ఓయూ నేత దీక్ష
- మోతీలాల్‌కు అన్ని వర్గాల మద్దతు
- సర్కారుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

› 2

### మోకాలిపై కూర్చున్నా మొర ఆలకించరా?

సోకాల్డ్ ప్రజాప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించడం లేదు. సీఎం ఇంటి ముందు మోకాళ్లపై కూర్చొని అభ్యర్థించినా వారి మొర ఆలకించడం లేదు. మేం విద్యా ప్రమాణాలు పెంచేందుకు పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. -హరీశ్‌రావు



## సీఎం రేవంత్ ఉద్యోగాలేవి?

- సీఎంగా అర్హతలేని వ్యక్తి.. మంత్రివర్గమంతా సమైక్యవాదులే
- ఇక తెలంగాణకు వాళ్లేం మేలు చేస్తరు?: గాలి వినోద్‌కుమార్
- కోదండరాం, ఆకునూరి, తీన్మార్ మల్లన్న మాట్లాడరెందుకు?
- నిరుద్యోగుల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ఖైరతాబాద్, జూన్ 26: నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఏమయ్యాయని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులను ఎందుకు భర్తీచేయడం లేదని ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్‌రెడ్డి అర్హుడు కాదని, అర్హత లేని వ్యక్తిని కుర్చీలో కూర్చోబెట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి › 2వ పేజీలో

## హామీలు నీటిమూటలు

### డిమాండ్ 1: జాబ్ క్యాలెండర్

**కాంగ్రెస్ హామీ: ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం.**

» ఆరు నెలలు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్ జాడ లేదని నిరుద్యోగుల ఆవేదన

### డిమాండ్ 2: పోస్టుల పెంపు

**కాంగ్రెస్ హామీ: గ్రూప్ 2, 3 పోస్టుల సంఖ్య పెంచుతాం.**

» కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన వాటి కంటే ఒక్క పోస్టూ పెంచలేదంటున్న అభ్యర్థులు

### డిమాండ్ 3: గ్రూప్-1 మెయిన్స్

**కాంగ్రెస్ హామీ:ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో ఎంపిక చేస్తాం.**

» మళ్లీ 1:50 నిష్పత్తిలోనే ఎంపిక చేస్తున్నదని, అసెంబ్లీలో అప్పటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్న అభ్యర్థులు

### డిమాండ్ 4: మెగా డీఎస్సీ

**కాంగ్రెస్ హామీ: 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్**

» 11 వేల పోస్టులతోనే డీఎస్సీ నోటిఫికేషన్ వేశారని, అందులోనూ కేసీఆర్ ప్రభుత్వంలో నోటిఫికేషన్ ఇచ్చినవే 5 వేల పోస్టులు ఉన్నాయని నిరుద్యోగుల ఆవేదన

### డిమాండ్ 5: జీవో - 46

**కాంగ్రెస్ హామీ: జీవో - 46ను రద్దు చేస్తాం.**

» జీవో-46తో గ్రామీణ ప్రాంతాల యువతకు అన్యాయం జరుగుతున్నదని అభ్యర్థుల మొర. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమయ్యిందని ప్రశ్న.

### డిమాండ్ 6: జేఎల్ ఫలితాలు

» జేఎల్ ఫలితాలు ఇవ్వకుండా గ్రూప్-4 పోస్టులు భర్తీ చేస్తే, జేఎల్ ఫలితాలు వచ్చిన తర్వాత గ్రూప్-4 పోస్టులు ఖాళీ అవుతాయని చెప్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరుద్యోగుల ఆవేదన.

## సీబీఐని నిలదీసిన కోర్టు!


- మద్యం పాలసీకి సిసోడియానే బాధ్యుడని సీఎం కేజ్రీవాల్ చెప్పారు
- కేంద్ర దర్యాప్తు సంస్థ వాదన
- అభ్యంతరం తెలిపిన కోర్టు
- అలా ఎక్కడ చెప్పారని నిలదీసిన న్యాయస్థానం
- కేజ్రీకి 3 రోజుల సీబీఐ కస్టడీ

› 8

## దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం


› 7

- జూనియర్ డాక్టర్ల డిమాండ్ల పరిష్కారానికి అంగీకారం
- సమ్మె విరమించిన డాక్టర్లు



## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తాం



- హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం
- కౌశిక్ పిటిషన్‌పై సర్కార్ స్పందన

హైదరాబాద్, జూన్ 26 (నమస్తే తెలంగాణ): హుజూరాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం హైకోర్టుకు తెలిపింది. పిటిషనర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చెప్తున్నట్టు ఈ నెల 27 తర్వాత చెక్కులు చెల్లకుండాపోయే అవకాశం లేదని తెలిపింది. ఆగస్ట్ నెల వరకు చెక్కులు చెల్లుబాటులో ఉంటాయని పేర్కొంది. ఇప్పటికే 71మంది లబ్ధిదారుల చెక్కులు బ్యాంకులకు పంపించామని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ చెప్పారు. ప్రభుత్వ జీవో ప్రకారం అర్హులైన అందరికీ చెక్కులను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ హామీని రికార్డుల్లో నమోదు చేసుకున్న › 3వ పేజీలో

## అధికార పార్టీ నేతల వేధింపులు రాణాలో బీఆర్‌ఎస్ నేత ఆత్మహత్యాయత్నం

- కాంగ్రెస్‌కు పోలీసుల వత్తాసు
- ఫిర్యాదు చేస్తే తనపైనే కేసు నమోదు చేశారని ఆవేదన
- పోలీస్‌స్టేషన్‌లోనే పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియో
- డీఎస్పీ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్, గిరిజనుల ధర్నా

› 3



## సిటీకి నీటి కటకట



### వరుణుడిపైనే జలమండలి ఆశలు

- కృష్ణా, గోదావరి జలాల తరలింపు సంక్లిష్టం
- గోదారి నుంచి వస్తున్నది 13.3 కోట్ల గ్యాలన్లే
- ప్రస్తుతం రోజుకు 3.9 కోట్ల గ్యాలన్ల కొరత
- కృష్ణా నుంచి 90 ఎంజీడీల సరఫరా బంద్

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 26 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో తాగునీటి సరఫరా వ్యవస్థ ఒత్తిడికి లోనవుతున్నదా? బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సమృద్ధిగా తాగునీటిని సరఫరా చేయడంతో సంతోషించిన నగర ప్రజలకు మళ్లీ కష్టాలు తప్పవా? ఈ ప్రశ్నలకు అవునన్న సమాధానమే వినిపిస్తున్నది. ప్రస్తుతం అటు కృష్ణా, ఇటు గోదావరి నుంచి అత్యవసర మోటార్లతో నీటిని తరలిస్తున్న జలమండలి.. ఇప్పుడు వరుణుడి కరుణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నది. వరుణుడు కరుణించేలోగా సాంకేతిక సమస్యలు › 7వ పేజీలో

## కౌలు రైతులకూ భరోసా!



- ఈ సీజన్ నుంచే ఇచ్చే యోచనలో ప్రభుత్వం
- సబ్‌కమిటీలో చర్చించి విధి విధానాలు ఖరారు
- రాష్ట్రంలో సుమారు 25 లక్షల కౌలు రైతులు
- ఏ విధంగా గుర్తించాలనే దానిపై చర్చ
- వారికి ఇవ్వడమెలా అంటూ మల్లగుల్లాలు!

హైదరాబాద్, జూన్ 26(నమస్తే తెలంగాణ): కౌలు రైతులకు కూడా ఈ సీజన్ నుంచే రైతుభరోసా (రైతుబంధు) అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. దీనిపై క్యాబినెట్ సబ్‌కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. రైతులతోపాటు కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్నది. అయితే, కౌలు రైతులను ఏ విధంగా గుర్తిస్తారనేది పెద్ద ప్రశ్నగా మారింది. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా, కౌలు రైతులు › 10వ పేజీలో



ఢిల్లీలో బుధవారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి తదితరులు

## ట్రిపుల్‌ఆర్‌కు నిధులివ్వండి

- హైదరాబాద్-విజయవాడ రహదారిని విస్తరించాలి
- కేంద్రమంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి

హైదరాబాద్, జూన్ 26 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి నిధులు మంజూరు చేయాలని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లకు విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై రాష్ట్రంలోని పలు రహదారుల విస్తరణ, కొత్తగా ప్రకటించాల్సిన జాతీయ రహదారుల గురించి ప్రస్తావించారు. ట్రిపుల్‌ఆర్‌లో 181.87 కి.మీ. పొడవైన దక్షిణ భాగాన్ని కూడా జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ (ఓఆర్‌ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు -కొత్తగూడెం వరకు ఉన్న జాతీయ రహదారి › 10వ పేజీలో

## రోడ్లు బాగోలేకుంటే టోల్ వద్దు

హైవే ఏజెన్సీలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సూచన › 8